RNI NO. TELTEL/2023/87655

05-11-2024

# దీక్ష ప్రభ

మంగళవారం

సంపుటి : 02 సంచిక : 233 పేజీలు : 4 | రూ.5

www.deekshaprabha.com

Follow: deekshaprabha

## సర్పంచ్‌లకు మార్చిలోగా బకాయిలు చెల్లిస్తాం: మంత్రి పొన్నం

తెలంగాణలో సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.తెలంగాణలో సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సర్పంచ్‌ల బకాయిలకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని, రాజకీయ పార్టీల ట్రాప్‌లో పడవద్దన్నారు. గాంధీభవన్‌లో మంత్రి పొన్నం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్ఠి (చిట్‌చాట్)లో మాట్లాడారు. సర్పంచులకు మార్చిలోపు బకాయిలు చెల్లిస్తామన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరిగా భారాస నేతలు సర్పంచ్‌ల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమైన వారే.. ఇప్పుడు ధర్నాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు ఏం చేశారు? అని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో వరదలు సంభవించినప్పుడు రూ.10 వేల కోట్ల నష్టం వాటిల్లితే.. కేంద్రం కేవలం రూ.400 కోట్లే ఇచ్చిందని మండిపడ్డారు.



## విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తాం

- గత పదేళ్లలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైంది
- రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలు నమ్మొద్దు
- విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్

**హైదరాబాద్, దీక్షప్రభ:** గత పదేళ్లలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నామన్నారు. ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు. విద్యార్థులతో సీఎం సోమవారం ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. యువజన సంఘాలు బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పించేలా చొరవ చూపాలి. స్కూల్స్, కాలేజీల్లో డ్రాప్ అవుట్స్ సంఖ్య తగ్గాలి. ఇది యువతపై ఉన్న అతి పెద్ద బాధ్యత. యువతరం విద్యను నిర్లక్ష్యం చేయొద్దు. గంజాయి, డ్రగ్స్ లాంటివి పెను ప్రమాదకరం. అలాంటి వ్యసనాల బారిన పడొద్దు. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి. కొన్ని రాజకీయ పార్టీలు రెచ్చగొట్టే విధంగా చేసే ప్రకటనలు నమ్మొద్దు. విద్యార్థులకు చదువు, సామాజిక స్పృహ రెండూ ముఖ్యమే. చదువుకున్న వారు ప్రయోజకులు అవుతారు. సామాజిక స్పృహతో సమాజానికి సేవచేసే వారు సమాజంలో హీరోలు అవుతారు. పాఠశాలల్లో విద్యతో పాటు సామాజిక అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు గ్రూప్ డిస్కషన్స్ ఏర్పాటు చేయాలి. ఉన్నత చదువులు చదవాలి.. తెలంగాణ పునర్నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలి" అని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## 2028లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయం

### బండి సంజయ్



**హైదరాబాద్, దీక్షప్రభ:** తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. యూఎస్‌లోని 'ఒవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భాజపా' ఎన్నారైలతో ఆయన భేటీ అయ్యారు.తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. యూఎస్‌కు చెందిన 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భాజపా' ఎన్ఆర్ఐ నేతలతో ఆయన దృశ్యమాధ్యమం ద్వారా సమావేశమ య్యారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రాష్ట్రంలో సీఎం హామీలకు విలువ లేకుండా పోయిందన్నారు. దక్షిణాదికి అన్యాయం పేరుతో ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని, మీడియా ప్రచారం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. భారాస పనైపోయిందని, ఆ పార్టీలో క్యాడర్ లేరన్నారు. ఆ పార్టీలో కొంతమంది నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలందిస్తామని, హిందూ ధర్మం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కనీసం ఐదుగురు విదేశీయులను భారత్‌లో పర్యటించేలా కృషి చేయాలని ఎన్నారైలకు ఆయన సూచించారు. దేశాభివృద్ధి కోసం తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

### మాజీ సర్పంచ్‌ల అరెస్టు దుర్మార్గం

రాష్ట్రంలో మాజీ సర్పంచ్‌ల అరెస్టు దుర్మార్గమని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు అప్పుల పాలవడానికి కారకులు భారాస, కాంగ్రెస్ పార్టీలేనన్నారు. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్.. మాట తప్పిందని విమర్శించారు. ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని విన్నవించినా చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూస్తారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్, భారాస పార్టీలకు మాజీ సర్పంచ్ కుంటుంబాల ఉసురు తగులుతుందన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పత్తి సేకరణ ప్రక్రియ వేగవంతం.. ఒక్కరోజే 3400 క్వింటాళ్ల కొనుగోళ్లు



**హైదరాబాద్, దీక్షప్రభ:** తెలంగాణలో పత్తి సేకరణ ప్రక్రియ వేగవంతమవుతోంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సీసీఐ అధికారులు 105 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.తెలంగాణలో పత్తి సేకరణ ప్రక్రియ వేగవంతమవుతోంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సీసీఐ అధికారులు 105 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇవాళ ఒక్క రోజే 1474 మంది రైతుల నుంచి 3400 టన్నుల పత్తి కొనుగోళ్లు జరిపినట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట చేతికొచ్చి మార్కెట్‌కు వస్తున్న నేపథ్యంలో 1472 మంది రైతుల నుంచి 2724 టన్నుల పత్తి కొనుగోళ్లు జరిగాయి. నిన్న మంత్రి తుమ్మల సీసీఐ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దీంతో పత్తి కొనుగోళ్లు ఊపందుకున్నాయి. క్షేత్రస్థాయిలో రైతులందరూ తమ పత్తి పంటను ప్రైవేట్ సంస్థలకు తక్కువ మద్దతు ధరకు విక్రయించి నష్టపోవద్దని మంత్రి సూచించారు. మార్కెటింగ్ శాఖ తీసుకొచ్చిన వాట్సప్ యాప్ ద్వారా దగ్గరలో కొనుగోలు కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకొని, అక్కడ గరిష్ఠ మద్దతు ధరకు పంటను విక్రయించుకోవాలని సూచించారు.

## ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వ ఆదాయం పెంచాలి

### డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, దీక్షప్రభ:** ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వ ఆదాయం పెంపు మార్గాలపై దృష్టిపెట్టాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.: ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే మార్గాలపై దృష్టిపెట్టాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. జాయింట్ వెంచర్లలో వివాదాలు పరిష్కరించి ఆదాయం పెంచాలన్నారు. దీని కోసం ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. డిప్యూటీ సీఎం అధ్యక్షతన ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సోమవారం సమావేశమైంది. మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్థిక, పురపాలక, రెవెన్యూ, పరిశ్రమలు, గృహనిర్మాణ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన పురపాలక, గృహనిర్మాణ, న్యాయశాఖల కార్యదర్శులతో కమిటీ ఏర్పాటు చేయాలని భట్టి సూచించారు. సమస్యకు పరిష్కారం చూపేలా వారం రోజుల్లోగా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. తమకు ప్రోత్సాహకాలు అందిస్తే నగరం విడిచి ఔటర్ రింగ్ రోడ్డు బయటకు వెళ్తామని కాలుష్యకారక పరిశ్రమల నిర్వాహకులు మంత్రివర్గ ఉపసంఘానికి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో.. ఈ విజ్ఞప్తులు పరిశీలించి వారు ఓఆర్ఆర్ బయట పరిశ్రమలు స్థాపించుకునేలా సహకరించి, ప్రోత్సహించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నగరంలో జీరో కాలుష్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ వచ్చేసింది. నవంబరు 5 నుంచి దరఖాస్తుల స్వీకరణ



**హైదరాబాద్, దీక్షప్రభ:** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. నవంబర్ 5 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. 2025 జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ పరీక్ష నిర్వహించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం గతంలో పేర్కొంది. ఈ సంవత్సరం మే 20వ తేదీ నుంచి జూన్ 2 వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. రెండో టెట్‌కు నవంబరులో నోటిఫికేషన్ జారీ చేసి జనవరిలో పరీక్షలు జరుపుతామని గత ఆగస్టులో జాబ్ క్యాలెండర్ విడుదల సమయంలో ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. టెట్ పేపర్-1కు డీఈడీ, పేపర్-2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు. స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందేందుకు టెట్ అర్హత ఉండాలని చెబుతుండటంతో వేల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా పరీక్షకు హాజరుకానున్నారు. టెట్ ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటివరకు తొమ్మిది సార్లు పరీక్షలు నిర్వహించగా...జనవరిలో పదోసారి జరగనుంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత మే పరీక్షతో కలుపుకొని ఆరుసార్లు పరీక్షలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండోసారి టెట్‌ను నిర్వహిస్తుండటం విశేషం.

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు.. కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..వారి సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలకు దిక్సూచిగా మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

దీక్ష ప్రభ
తెలుగు దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

మీకో చక్కని వేదికగా నిలుస్తోంది. ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

సంప్రదించండి
95500 21491

# కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు అర్థరహితం

- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య




**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** రాష్ట్రంలో తన సొంత తల్లికి చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి ఇతరులకు ఏం న్యాయం చేస్తాడని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య విమర్శించారు. సోమవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పగిడ్యాల మండల పరిధిలోని ముచ్చుమర్రి గ్రామంలో వాసంతి అనే బాలిక అత్యాచారానికి గురై, అదృశ్యమై నేటికీ120 రోజులు గడిచిపోయిందని ఆ సంఘటన జరగడం బాధాకరమన్నారు. అయితే ఆదివారం వైసీపీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు బాధితురాలి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆర్థిక సహాయం చేసేందుకు ముచ్చుమర్రి గ్రామానికి రావడం మంచిదే కానీ ఆ సందర్భంలో అధికార పార్టీ నిందితులను పట్టుకోవడంలో విఫలమైందని కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని ప్రభుత్వంపై బురద చల్లడం హేయమైన చర్య అన్నారు. జరిగిన సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెంటనే స్పందించి పోలీస్ శాఖకు నిందితులను పట్టుకునేందుకు ఆదేశించడం జరిగిందని ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు.ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వంపై నిందలు వేయడం మానుకోవాలని వైసీపీ ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే హితవు పలికారు. ప్రస్తుతం బాలిక అత్యాచారం అదృశ్యమైన కేసులో ఇప్పటికీ పోలీస్ విచారణ కొనసాగుతుందని ఇందులో ఎలాంటి రాజకీయాలకు తావు లేదన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆస్తిలో సమాన వాటాహక్కును కల్పించిన ఘనత టిడిపి ప్రభుత్వాని దేనన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విచ్చలవిడిగా రాక్షస పాలన సాగించి అందులో భాగంగానే దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఘనత వైసీపీ పార్టీ ఎమ్మెల్సీకే దక్కింది అన్నారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ రథసారధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాంటి గూండాలకు,రౌడీయిజానికి తావు లేకుండా యువతను ఉపాధి వైపు మళ్లించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ,మైనార్టీలకు సమాన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మహా యజ్ఞం కొనసాగుతుందన్నారు. లాంటి సామాన్య కార్యకర్తకు ఎమ్మెల్యేను చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు.ఇవన్నీ పట్టించుకోకుండా ఆలూరు ఎమ్మెల్యే ప్రభుత్వంపై అర్థరహిత విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు.ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు వైసీపీ నాయకులు నాలుకను అదుపులో పెట్టుకొని మాట్లాడాల న్నారు.ఈ సమావేశంలో పగిడ్యాల టీడీపీ మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి, టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు మీనాక్షి, పట్టణ టిడిపి కౌన్సిలర్ గుంజుపల్లె భాస్కర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ముర్తుజావలి,రాష్ట్ర టిడిపి మైనార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి షకీల్ అహ్మద్,టిడిపి నాయకులు వేణు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం తగదు

- తాహసిల్దార్ శ్రీనివాసులు

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం చేయరాదని ఎమ్మార్వో శ్రీనివాసులు అధికారులకు సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్ )ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం మండల తాసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమనికి మున్సిపల్ కమిషనర్ బేబీ ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మహాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పట్టణ గ్రామల పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కారానికి పిజిఆర్ఎస్ కార్యక్రమం అని ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించి ప్రజలకు తెలియజేశారు.ముఖ్యంగా ప్రజల అర్జీలను స్వీకరించిన వెంటనే ఉన్నతాధికారుల ఆదేశాల అనుసరించి మీ పరిధిలో కచ్చితంగా పరిష్కారం చూపాలని అధికారులకు హెచ్చరించారు. ప్రజల అభివృద్ధికి ప్రభుత్వ అధికారులు ప్రజలకు సహకరించాలని అన్నారు.లేని పక్షాన ఉన్నత అధికారుల దృష్టికి ఫిర్యాదు చేయక తప్పదని హెచ్చరించడం జరిగింది.వివిధ శాఖ అధికారులు,రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నవనంది పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత అవగాహన కార్యక్రమం

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** భగవద్గీత మానవ జీవితానికి జీవన గీతా అని టీటీడీ,హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.నందికొట్కూరు నవనంది విద్యా సంస్థల విద్యార్థులకు భగవద్గీత గురించి వివరిస్తూ విద్యార్థులకు ఉచితంగా భగవద్గీతను అందజేశారు.విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు మాట్లాడుతూ భగవద్గీతను పాఠ్యాంశంగా పుస్తకాలలో చేర్చితే దుష్పరిణామాలు దూరమవుతాయన్నారు. నిజానికి జ్ఞాన యోగం,కర్మ యోగం వేరువేరుకావు అని పేర్కొన్నారు. ప్రతిఫలాపేక్ష లేకుండా,భౌతిక వాంఛలకు లోను కాకుండా చేసే పనుల వల్ల,విద్యుక్త ధర్మాచరణ వల్ల, అంతఃకరణం పరిశుద్ధ మవుతుంది అన్నారు. ఇది మోక్షసాధనకు మొదటి మెట్టు. ఇలా అంతఃకరణ శుద్ధి పొందిన సాధకుడు అన్నిటినీ పరమాత్మమయంగానే చూస్తాడు అని పేర్కొన్నారు. ఏవని చేసినా అది చేసింది తాను కాదనుకుంటాడు.తానుచేసే పనులన్నిటికీ..కర్త, కర్మ, క్రియ భగవంతుడే అని పురాణాల్లో చెప్పడం జరిగిందని అన్నారు. ఇలా ఉండడాన్నే సాంఖ్యయోగం లేదా జ్ఞానయోగం అంటారు ఆయన విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నందికొట్కూరు మున్సిపల్ కార్మికులకు డైలీ వేజీ వేతనాలు ఇవ్వాలి




- కమిషనర్ కు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు మున్సిపల్ కార్మికులకు డైలీ వేజీ కార్మికుల వేతనాలు పెంచాలని నందికొట్కూరు తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో సిఐటియు నాయకులు ఎం.నాగేశ్వరరావు, పి.గోపాలకృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి.పరమేష్,కాజా భాషా, కార్మికులు ప్రదీప్ కుమార్,చెన్నయ్య, శ్రీకాంత్, అశోక్, నాగన్న,వెంకట్ రమణ రైతు సంఘం కార్యదర్శి బేస్తరాజు తదితరులు పాల్గొన్నారు సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ..నందికొట్కూరు మున్సిపాలిటీలో గత పది సంవత్సరాల నుండి 80 మంది శానిటేషన్ విభాగంలో డైలీ కార్మికులుగా పనిచేస్తున్న వారికి రోజు 320 రూపాయలు ఇచ్చి ప్రభుత్వం శ్రమ దోపిడీ చేసుకుంటున్నారని వారు ఆరోపించారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించిన అమలు జరగడం లేదన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించిన పాలకులు అమలు చేయడం లేదని వారు ఆరోపించారు. మున్సిపాలిటీ కార్మికులు చేసే పని వెలకట్టలేని దని వారు తెలియజేశారు.నీచాతి నీచమైన పనులు చేస్తున్న ప్రభుత్వం శ్రమను గుర్తించకపోవడం విచారకరమన్నారు.కావున ప్రభుత్వం వెంటనే డైలీ వేజి కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలని వారి డిమాండ్ చేశారు. కనీసం 320 నుండి రోజుకు 600 వేతనం అన్న పెంచాలని మున్సిపాలిటీ కార్మికులకు బట్టలు,నూనె , సబ్బులు, బ్లౌజులు సప్లై చేయాలని వారు కోరారు.

# చైల్డ్ వెల్ఫేర్ ద్వారా పాఠశాల మానేసిన బాలుడు చేరదీత







**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** చైల్డ్ వెల్ఫేర్ ద్వారా ఓ బాలుడిని చేరదీసిన సంఘటన మండలంలోని దాసు తండాలో సోమవారం చోటుచేసుకుంది. దాసు తండాకు చెందిన 13 సంవత్సరాల ఓ బాలుడు పాఠశాలకు వెళ్లకుండా, చెడు వ్యసనాలకి అలవాటు పడి తిరుగుతున్నాడని తండాకు చెందిన కొందరు యువకులు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి సమాచారాన్ని అందించారు.వెంటనే స్పందించిన చైల్డ్ లైన్ సిబ్బంది ప్రభు, కళ్యాణి, ఆమనిలు తండాకు చేరుకొని బాలుడి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహి ంచారు. అనంతరం బాలుడు మానేసిన పాఠశాలలో తిరిగి చేర్పించారు. 24 గంటల్లో ఆపదలో ఉన్న బాల, బాలికలకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ద్వారా అందుబాటులో ఉంటామన్నారు.బడి మానేసి చెడు వ్యసనాలకు పాల్పడుతున్న బాల, బాలికలు ఉన్నచో 1098 ద్వారా వివరాలు అందించినచో వారికి చైల్డ్ లైన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు .కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్స్ ప్రభు, కళ్యాణి,ఆమనిలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యస్.జి.యఫ్ అండర్ -17 టేబుల్ టెన్నిస్ బాల బాలికల క్రీడలు

- క్రీడలతో విద్య ఉద్యోగాల్లో అందిపుచ్చుకోవాలి
- యన్.ఆర్ఐ సురేంద్రనాథ్ రెడ్డి



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** గత రెండు రోజులుగా నంద్యాల పట్టణంలో ని స్థానిక పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం లో జరుగుతున్న అండర్- 17ఎస్.జి.ఎఫ్ బాల,బాలికల టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి క్రీడలు నేటితో ముగిశాయి.ఈ కార్యక్రమానికి కాలిఫోర్నియాలో నివాసం ఉంటున్న యన్.ఆర్.ఐ సురేంద్ర నాథ్ రెడ్డి , స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టేబుల్ టెన్నిస్ రాష్ట్ర పరిశీలకు శ్రావణ్ కుమార్,ఐ.ఎం.ఎ మాజీ అధ్యక్షుడు డా.రవి క్రిష్ణ,నంద్యాల డి.యస్.డి.ఓ.- ఎం.ఎన్.వి.రాజు ముఖ్య అతిథులుగా హాజరై ఫైనల్ మ్యాచ్ కు ముందు క్రీడాకారులను పరిచయం చేసుకుని కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. నంద్యాల జిల్లా విద్యా శాఖ అధికారి పి.జనార్ధన రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉన్నతాధికారి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ భానుమూర్తి రాజు సలహాలు,సూచనలతో ఈ కార్యక్రమము నంద్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ..క్రీడల్లో రిజర్వేషన్ ద్వారా ప్రతిభ కలిగిన క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు సాగాలని కోరారు.అనంతరం టేబుల్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి క్రీడలలో టీం మరియు వ్యక్తిగత విభాగాల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ టేబుల్ టెన్నిస్ కోచ్ ముంతాజ్ బేగం, ఏ.పీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ రెడ్డి,నంద్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర ,దండే నాగరాజు ,ట్రేజరర్ భుజంగ రావు, టోర్నమెంట్ టెక్నికల్ అడ్వైజర్ విశ్వనాథ్, ఫిజికల్ డైరక్టర్ లు వెంకటేశ్వర్లు, రాజశేఖర్, వెంకటేష్ ,శేషు, సుంకన్న, షేక్ షావలి, భరత్ రెడ్డి ,నాగరాజు, సురేష్ నాయుడు, చంద్ర, దాసు, సురేంద్రనాథ్ రెడ్డి,రాంబాబు , క్రిష్ణయ్య, చంద్రా వతమ్మ ,కవిత, శివమ్మ ,రేణుక తదితరులు పాల్గొన్నారు.



# రేణుక టెక్స్ టైల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పట్టణంలోని మున్సిపాలిటీ కాంప్లెక్స లో నంద్యాల జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మూర్తుజావలి,తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ-మద్దిలేటి, సోషల్ మీడియా ప్రతినిధి పసుల శ్రీనివాసులు నాయుడు,నంద్యాల జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు ఎం.నాగన్న, గౌరవ అధ్యక్షులు వి.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు, కోశాధికారి శేషమ్మ,సభ్యులు సరస్వతి,షేక్షావలి మరియు జువ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి మరియు కన్వీనర్లు,పట్టణ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసిన యాదగిరి రెడ్డి



**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** మానవత్వ దృక్పథంతో అనాద లుగా మిగిలిన కుటుంబానికి అండగా ఉంటామని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ టేకుల యాదగిరి రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పెద్దనాగరం గ్రామానికి చెందిన కొరిని సాగర్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యంను అందజేశారు.అనంతరం సాగర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు.సాగర్ కుటుంబ సభ్యులు టేకుల యాదగిరి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి, నాయకులు బాణాల వెంకన్న, మార్క వెంకన్న, మందుల ఉపేందర్,బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

■ ఎస్ఐ,విద్యార్థి విద్యార్థినీలకు బహుమతుల ప్రధానం



**నందికొట్కూరు,దీక్ష ప్రభ :** రాష్ట్రం విపరీతంగా పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తత కలిగి ఉండాలని బ్రాహ్మణ కొట్కూర్ ఎస్ఐ తిరుపాల్ విద్యార్థులకు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల సైబర్ నేరాలు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.అందులో భాగంగానే విజేతలైన. ఫాతిమా బి,శరణ్య ,మరియు ఎస్ సమ్రీన్ లకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి తోటి వారికి కూడా అవగాహన కల్పించి వీటి పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన తెలియజేశారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని ఎస్ఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు పి.రఫీ అహ్మద్, డి.ఈశ్వరయ్య, డి.అల్లి హుస్సేన్,నౌమాన్ హుస్సేన్, ఉపాధ్యాయురాలులు నాగ సుశీల, శివమ్మ,ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వరకట్నం వేధింపులతో వివాహిత మృతి

■ నిందితుని రిమాండ్ కు తరలింపు

■ ఎస్ఐ మాలోత్ సురేష్

**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** వరకట్నం వేధింపులతో గత నెల దసరా పండుగ రోజున వివాహిత మృతి చెందిన సంఘటనలో నిందితుని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాస్ తండ శివారు దాస్ తండాకు చెందిన గుగులోత్ శిరీష (28) ఈనెల 1న శుక్రవారం పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మరణించారు. శిరీష తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.కేసు దర్యాప్తు చేసి సోమవారం నిందితుని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు.

## పటాన్ చెరు వరకు మెట్రో విస్తీర్ణం...!

■ ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న ప్రజల కోరికను నెరవేర్చిన మెదక్ ఎంపీ

■ సెంట్రల్ టెలికాం బోర్డ్ మెంబర్ బిజెపి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** స్థానిక పటాన్చెరు తన నివాసంలో టెలికం బోర్డు మెంబర్ బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రజలు ఉద్యోగస్తులు రవాణా సమస్యలు రోడ్లపై యాక్సిడెంట్లు జరిగే ఎన్నో ప్రాణాలు కోల్పోతా ఉన్నారు రోడ్లపై జరిగే యాక్సిడెంట్ ల వల్ల ఎంతోమంది కుటుంబాలు ఇబ్బందిపడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపిస్తానని ఆరోజు చెప్పడం జరిగింది అందులో భాగంగానే మెదక్ పార్లమెంట్ ఎన్నికలు జరిగి గెలిచిన అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటి కార్యక్రమం ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీర్చాలని మెట్రో ఎండిని కలిసి వారికి మెట్రో రైల్ ను సంగారెడ్డి వరకు పొడిగించాలని లెటర్ ఇచ్చి ఆ రోజే చెప్పడం జరిగింది.నేను లెటర్ ఇచ్చి పడుకునే వ్యక్తిని కాదు ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేస్తాను కచ్చితంగా డిసెంబర్ లోపల ఈ యొక్క రైలు సాధించాలని చెప్పి అప్పుడు చెప్పడం జరిగింది.చెప్పిన విధంగానే శ్వాయాశక్తుల ప్రయత్నాలు జరిపి సాంక్షన్ అయ్యేవరకు పోరాటం చేయడం జరిగింది.అందులో భాగంగా మియాపూర్ నుంచి పటాన్చెరువు వరకు మెట్రో కారిడార్ విస్తరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 196 ను విడుదల చేసింది. మియాపూర్ నుంచి పటాన్ చేరు వరకు 13.4 కిలోమీటర్లు మెట్రో కారిడార్ ఏడవ కారిడార్ కింద విస్తరింప చేసేలా చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుకి భారతీయ జనతా పార్టీ మరియు ఇక్కడి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగడి బాలరాజు దిశా కమిటీ మెంబర్ బిజెపి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మాజీ కే.సుజాత, ప్రముఖ న్యాయవాది సీనియర్ బిజెపినాయకులు యం.రామ్మోహన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటింటి సర్వేపై వీడియో కాన్ఫరెన్స్

■ కుటుంబ సర్వేకు అన్ని విధాలుగా సన్నద్ధం

■ ఈ నెల 06 నుండి సర్వే పై అధికారులకు దిశా నిర్దేశం




**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక,సామాజిక,రాజకీయ,విద్య, ఉపాధి,కుల వివరాల సేకరణకై ఈ నెల 06 నుండి చేపట్టనున్న ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని అన్ని విధాలుగా అనుమానాల పై జిల్లా మాస్టర్ ట్రైనర్లచే ఇటీవల శిక్షణ ఇప్పించారు.సోమవారం సర్వే ఏర్పాట్లపై నర్సింహులపేట మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిసోర్స్ పర్సన్లు, జిల్లా అధికారులు సమీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్యుమరేషన్ బ్లాక్ లను పక్కాగా గుర్తించాలన్నారు.తదనుగుణంగా పూర్తిస్థాయిలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు,డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని మండల అధికారులకు సూచించారు.ఏ ఒక్క నివాస గృహం సైతం తప్పిపోకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు. సర్వే సందర్భంగా సేకరించిన ఆయా కుటుంబాల స్థితిగతులకు సంబంధించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసేలా సరిపడా సంఖ్యలో డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందన్నారు. ఎన్యుమరేటర్లు, పర్యవేక్షకులు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించామని, జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాల్లో పక్కాగా సర్వే నిర్వహించేలా సన్నద్ధం చేశామని తెలిపారు.ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావులేకుండా ఎన్యూమరేటర్లు పక్కాగా సర్వే నిర్వహిస్తూ,ఆయా కుటుంబాలకు సంబంధించిన సమగ్ర వివరాలు సేకరించేలా చూడాలన్నారు. సూపర్వైజర్లు సర్వే తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను నిశితంగా పరిశీలించాలని, తప్పులు లేకుండా ఆన్లైన్లో వాటిని నమోదు చేయించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో తాహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో మాధవి,నాయబ్ తాసిల్దార్ సంజీవ,ఎంఈఓ మోహన్ రావు,ఎంపీఓ యాకయ్య, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో విద్య ఎంత ముఖ్యమో సంస్కృతి సంప్రదాయం అంతే ముఖ్యం

■ ఒక పుస్తకంతోని ఒక వ్యక్తి జీవితం మారుతుంది

■ ఆనాడు గ్రంథాలయాలు విచ్ఛిన్నమైతే వాటికి జీవం పోసింది పాత్రికేయుల కృషి పాత్ర ఎంతో ఉంది

■ పుస్తకాలు చదివితే ఎంతోమంది చైతన్యవంతులు అవుతారు ఎన్నో విషయాలు తెలుస్తాయి


■ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టింది

■ రాష్ట్రంలో అన్ని గ్రంథాలయాన్ని మెరుగుపరుస్తాం

■ ముఖ్యంగా యువతి,యువకులు వీటిని వినియోగించుకోవాలి

■ మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా సుహాసిని రెడ్డి

■ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ రాజా నరసింహ వెల్లడి









**మెదక్ ప్రతినిధి,దీక్ష ప్రభ:** ఇప్పుడు ఉన్నా సమాజంలో విద్యుత్ పాటు, సామాజిక సంస్కృతి చాలా కీలకమైందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు.సోమవారం నాడు మెదక్ జిల్లా నూతనంగా జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గా సుహాసిన్ రెడ్డి నియమించడం.ఈ ప్రమాణ స్వీకారంలో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ.. ఆనాడు గ్రంథాలయాలు విచ్చిన్నం అయిపోతే వాటి అభివృద్ధి కోసం ఆనాటి పాత్రికేయుల వాళ్ల కృషి , శ్రమ ఎంత ఉందని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వాలు గ్రంథాలయ పట్టించుకున్న పాపన్న పోలేదని గ్రంథాలయంలో చదువుకుందాం అంటే విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు అందుబాటులో లేకపోవడం వలన చాలామందికి ఉద్యోగాలు రాకుండా పోయాయని అయినా వెల్లడించారు. గ్రంథాలయంలో అన్ని పుస్తకాలు ఉండేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తన వంతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకుపోయి రాష్ట్రంలో అన్ని గ్రంథాలయాల్లో అభివృద్ధిపరిచి అన్ని పుస్తకాలు ఉండేటట్టు చూస్తామని అయినా తెలిపారు. పుస్తకాలు అందుబాటులో ఉంటే నిరుద్యోగ యువత,యువకులు చక్కగా చదువుకోడానికి ఆస్కారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈరోజుల్లో చదువుకుంటేనే సమాజంలో పేరు ఉంటుందని పేరు కాకుండా సంప్రదాయం కూడా చాలా ముఖ్యమైందని తల్లిదండ్రులు కూడా తన పిల్లల్ని మంచి భవిష్యత్తులో ఉండాలంటే చక్కగా చదువుకొని ఇంటికి మంచి పేరు తెచ్చి సమాజ సేవ కూడా చేయాల్సిన బాధ్యత ఎంత ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు వైద్యంకి పెద్ద పీట వస్తుందని అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాల్సిన భావంతోనే ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, అడిషనల్ కలెక్టర్ నగేష్,మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు, నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు గూడూరు కృష్ణ,అంజనేయులు,బుజ్జ పవన్,జీవన్ రావు, హఫీజ్ ఉద్దీన్, శ్రీనివాస్ చౌదరి,మేకల రవి, తదితరు పాల్గొన్నారు.

## నాడు వెన్నుపోటు..నేడు వెన్నపూసా

■ సర్పంచులపై బిఆర్ఎస్ కపట ప్రేమ

■ ఐదేళ్లలో బిల్లులు బకాయిలు పెట్టింది మీరు కాదా

■ ట్రెజరీలో పంచాయతీ నిధులను ఫ్రీజ్ చేయించింది మీరు కాదా

■ నాడు ఆందోళన చేపడుతా మన్న సర్పంచులను అరెస్టు చేయించింది మీరు కాదా

■ మీ హయాంలో నిధులు లేక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకోలేదా

■ నాడు నోరు మెదపని బిఆర్ఎస్ సర్పంచులు ఇప్పుడెందుకు ప్రశ్నిస్తున్నారు

■ బిఆర్ఎస్ తీరుపై సర్పంచుల సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అంబటి ప్రభాకర్ ధ్వజం



**షాద్ నగర్,దీక్ష ప్రభ:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి పదేళ్ల కాలంలో సరైన నిధులు విడుదల చేయకుండా మోకాళ్ళడ్డుకొని సర్పంచులకు వెన్నుపోటు పొడిచిన బిఆర్ఎస్ సర్కారు అధికారం కోల్పోయాక సర్పంచులపై ప్రేమ ప్రదర్శించడం విడ్డూరంగా ఉందని సర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అంబటి ప్రభాకర్ అన్నారు. పంచాయతీల పెండింగ్ బిల్లుల విషయంలో బిఆర్ఎస్ వైఖరిని ఆయన ఎండగట్టారు.ఎవరి హయాం నుండి బిల్లులు పెండింగ్ లో ఉన్నాయో చెప్పాలన్నారు.బిఆర్ఎస్ పాలనలో సర్పంచులు గౌరవం కోల్పోకుండా పాలన సాగించేందుకు భార్యల నగలు తాకట్టు పెట్టి వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పంచాయతీ పన్నులు, ఇతరత్రా రూపేనా వచ్చిన ఆదాయాన్ని గ్రామ సమస్యల కోసం వాడుకోని య్యకుండా ట్రెజరీలో ఫ్రిజ్ చేయించిన ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. నాటి కేసీఆర్ పాలనలో ఉన్న బిఆర్ఎస్ సర్పంచులు అప్పుడు బిల్లుల కోసం కిమ్మనకుండా ఉండి ఇప్పుడు ఆందోళన చేస్తామనడం సిగ్గుగా ఉందన్నారు. నిధులు లేక సొంత డబ్బులతో పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించిన రోజులను గుర్తు చేసుకోవాలని కోరారు. ఇప్పటికైనా మాజీ సర్పంచులు బిఆర్ఎస్ తన పబ్బం కోసం పన్నిన వలలో చిక్కుకోవద్దని సూచించారు .నాటి ప్రభుత్వ హయాంలో బకాయిలు పడ్డ బిల్లుల విషయంపై రేవంత్ రెడ్డి సర్కారుకు విన్నవించి సానుకూలంగా బిల్లులు మంజూరు చేయించుకోవాలని ఆయన వివరించారు.

## ప్రభుత్వం ప్రజా వైద్య ఆరోగ్యంపై నూతన పాలసీని అమలు చేస్తున్నాం

■ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

■ త్వరలో ఐసీయూ, ఎన్.డి.సి,అత్యవసర వైద్యశాఖ,ట్రామా కేంద్రాల ఏర్పాటు

■ ఐదు బెడ్లతో డయాలసిస్ కేంద్రం నేటి నుంచి సేవలందిస్తుంది





**మెదక్ ప్రతినిధి,దీక్ష ప్రభ:** నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి 5 పడకల సామర్థ్యంతో రూ.50.00 లక్షల రూపాయల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి,మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొనీ, ప్రారంభించారు.నూతన డయాలసిస్ సెంటర్ 22 మంది డయాలసిస్ రోగులకు నేటి నుంచి లబ్ధి చేకూరనుంది. ఏరియా హాస్పిటల్, నర్సాపూర్ - 5 పడకల కెపాసిటీతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవం ..నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి పరిధిలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 1 కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నర్సాపూర్ పట్టణం మధ్యలో ఉంది, ఇందులో కౌడిపల్లి మొత్తం కలిపి సుమారు 2 లక్షల మంది జనాభా ఉన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ..మెదక్ జిల్లా మెదక్ జిల్లా ఆసుపత్రిలో సుమారు 100 మందికి పైగా డయాలసిస్ రోగులు చికిత్స పొందుతున్నారని. 100 మందిలో 22 మంది డయాలసిస్ రోగులు నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన వారిగా వివరించారు.నర్సాపూర్ నియోజకవర్గం నుండి మొత్తం రోగులు: 22 మంది రోగులు నర్సాపూర్-7, కౌడిపల్లి-5, కుల్చారం మండలం - 10 రోగులు ఉన్నట్లు పేర్కొన్నారు వారానికి 3 సార్లు : 14 మంది రోగులకు చికిత్స అందిస్తు న్నట్లుగా వివరించారు. ఈ 22 మంది డయాలసిస్ రోగులే కాకుండా సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా, నిమ్స్, హైదరాబాద్, మల్లారెడ్డి ఆసుపత్రుల్లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరికొందరు రోగులు చికిత్స పొందు తున్నారని తెలిపారు. నర్సాపూర్ ప్రాంతానికి త్వరలో ఐసీయూ ఎన్డీసీ ట్రామా అత్యవసర శాఖ లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వం వైద్య ఆరోగ్యం పై నూతన పాలసీని అమలు చేస్తామన్నారు .మహమ్మద్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. అనంతరం



కౌడిపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు స్థిరమైన లక్ష్యం ఉండాలని విద్యార్థులకు సూచించారు.